





## కత్తుల మల్లన్న స్వామిని దర్శించుకొన్న వేముల

బాల్కొండ, బతుకమ్మ :మండలంలోని బోదేపల్లి గ్రామ కత్తుల మల్లన్న స్వామి వారిని మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి దర్శించుకొన్నారు. శుక్రవారం కత్తుల మల్లన్న స్వామి విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమానికి హాజరైన ఆయన స్వామి వారి కల్యాణమహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించి స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమ నిర్వాహకులు, అర్చకులు శాలువ తో ఎమ్మెల్యే ను సన్మానించారు.











## భీమ్‌గల్ పీహెచ్‌సీలో మెగా హెల్త్ క్యాంప్

భీమ్ గల్, బతుకమ్మ :వంద రోజుల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా శుక్రవారం భీమ్ గల్ గవర్నమెంట్ హాస్పిటల్ లో స్పెషలిస్ట్ డాక్టర్లతో మెగా హెల్త్ క్యాంప్ ను నిర్వహించారు. ఇందులో భాగంగా జనరల్ మెడిసిన్, గైనోకాలోజి, ఆర్థోపెడిక్, అప్తాల్మలాజీ, పిడియాట్రిక్స్, డెంటల్ విభాగలకు చెందిన స్పెషలిస్ట్ డాక్టర్లతో వైద్య సేవలను అందించారు. ఈ మెగా హెల్త్ క్యాంపులో జనరల్ మెడిసిన్ డాక్టర్ ప్రియాంక , డా . సంకీర్తన, ఆప్తాల్మజీ, డా .ఇర్షాద్ , గైనకాలజిస్ట్, డా. అర్చన, పీడియాట్రిక్, డా. ప్రవీణ్ డెంటిస్ట్ డా.సల్మాన్ ఆర్థోపెడిక్ లు హాజరై అయి సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డాక్టర్లు డా .రవీందర్ డిప్యూటీ డిఎంహెచ్వో, డా శ్వేత, పి ఓ ఎం సి హెచ్ , డా అజయ్ పవర్, డా అజ్మతున్నీసా బేగం, డా ప్రియాంక, డా శరత్ చంద్ర, **పీహెచ్ ఎన్, సూపర్వైజర్లు, నర్సింగ్, ఫార్మసీ ఆఫీసర్లు, ఆరోగ్య కార్యకర్తలు , ఆశాలు ఆయుష్ సిబ్బంది**

డా మమత,
డా తేజస్విని ,ఫార్మసిస్ట్, ఎస్ ఎన్ఓ,ఇతర ఐకెపి సిబ్బంది , డి ఆర్ డి ఓ సిబ్బంది, ఐకేపీ జిల్లా డిపియం సూదాం వెంకటేష్, ఐకేపీ.సీసీ లు పురస్తు నరేష్, వర్ణం శ్రీనివాస్, సిబి భాస్కర్, గడాల రఘుపతి,సుమలత. ముత్యం గణేష్, మండల సమాఖ్య ఓబీ లు సత్తెమ్మ. లక్ష్మి లు పాల్గొన్నారు.







